క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష

ఆలేరురూరల్ : అసంపూర్తిగా నిలిచిన రైల్వే అండర్‌పాస్ సాధన కోసం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష శనివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ కోఆర్డినేటర్ బందెల సుభాష్, అసెంబ్లీ కన్వినర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు జహంగీర్, సిద్దులు, రాజు, రమేష్, మురళి, మల్‌రెడ్డి, నర్సింహ రెడ్డి, సంపత్, కంతుల శంకర్, హరికృష్ణ, రాములు, సందీప్, వెంకటేష్, సిద్దులు, శ్రీనివాస్, హరిబాబు, భాస్కర్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఈ నెల 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాకుట్ల చొక్కకుమారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, యశోద, వెంకటమ్మ, రాములమ్మ, పోషమ్మ, బాలలక్ష్మి, అండమ్మ, నర్సింహ, స్వామి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : పట్టణంలోని సమ్మద్ చౌరస్తా ఏరియాకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మద్ చౌరస్తా ఏరియాలో ఉన్నటువంటి పాత విద్యుత్ పోల్స్‌ను షిఫ్టింగ్ చేయనున్నట్లు తెలిపారు.

3వ తేదీ వరకు భగీరథ నీటి సరఫరా..

మోత్కూరు : మండల పరిధిలోని అనాజీపురం, బుజిలాపురం గ్రామాల మధ్యన మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మరమ్మతులు చేస్తున్నందున ఈ నెల 3వ తేదీ వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ సంతోష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నందున సర్పంచ్‌లు ప్రత్యామ్నాయ బోరు వాటర్ ఏర్పాట్లను చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెంలో శనివారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాటం గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కందుల శంకరయ్య, రాపోలు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా రాపోలు విష్ణు వర్ధన్, కార్యదర్శిగా బొడిగ ఐలయ్య, కోశాధికారిగా పాలోజు నర్సింహ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు గరిసె రవి, బద్దం సంజీవరెడ్డి, పలుసం సతీష్, బాతరాజు బాల్ నర్సింహ, బోళ్ల శ్రీనివాస్, పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న, మామిడి వెంకట్ రెడ్డి, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మెరుగు స్వామి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ అబ్బయ్య, ఎడ్ల శ్రీనివాస్, కోర్ కమిటీ సభ్యులు ఆదినారాయణ గోవర్ధన్, జంగయ్య, వెంకటేశం, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కమిటీ..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) పద్మశాలి సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా నల్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పెంట శంకరయ్య, కోశాధికారిగా సాయిని శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా ఎలగందుల శ్రీనువాస్, కార్యవర్గ సభ్యులు అంబటి రాజు, వంగరి బుచ్చిరాములు, గుర్రం నరసింహ, బొజ్జ వెంకటేశ్వర్లు, నల్ల దయానందం, సుల్తాన్ కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. సమావేశంలో రచ్చ గోవర్ధన్, రచ్చ భిక్షపతి, వంగ శ్రీనువాస్, ఎలగందుల శ్రీనువాస్, సాయిని బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

మోటకొండూర్: మండలంలోని మాటూరు గ్రామంలో ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు శనివారం శ్రమదానం నిర్వహించారు. మురుగు కాల్వలను శుభ్రం చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగామ్ అధికారి డాక్టర్ హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజాపేట : మండలంలోని నెమిల, బేగంపేట గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జెల్ల భిక్షపతి గౌడ్, సర్పంచ్ మేకల మమత, ఎంపీటీసీ లేగల శ్రీలత, నాయకులు మేక వెంకటేశ్వర్ రెడ్డి, గుర్రం నర్సింహులు, వీరేషం, యాకూబ్, బోగ హరినాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

చౌటుప్పల్ : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు పాల్గొన్నారు.

కవర్ షెడ్ల నిర్మాణాల్లో జాప్యం

- రామన్నపేట మార్కెట్ యార్డులో గతేడాది ప్రారంభమైన పనులు
- బిల్లులు మంజూరు కాకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిన వైనం



రామన్నపేటలో నిలిచిన కవర్ షెడ్ నిర్మాణ పనులు

రామన్నపేట : రామన్నపేట వ్యవసాయ మార్కెట్‌లో గత ఏడాది చేపట్టిన కవర్ షెడ్ల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు భద్రపరిచేందుకు రామన్నపేట మార్కెట్ యార్డులో కవర్‌షెడ్ల నిర్మాణం చేయాలని 2022లో పాలకవర్గం నిర్ణయించింది. ఇందుకు రూ. 50లక్షల నిధులను కేటాయించారు. నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య 2022 సెప్టెంబర్ 19న శంకుస్థాపన చేశారు. 20 ఫీట్ల వెడల్పు, 50 ఫీట్ల పొడవుతో నిర్మించ తలపెట్టిన కవర్ షెడ్ల నిర్మాణ పనులు పిల్లర్ల వరకు పూర్తయ్యాయి. బెడ్‌వేసి, పైకప్పు బిగించాల్సి ఉంది.

బిల్లులు చెల్లించకపోవడంతోనే..

కవర్ షెడ్ నిర్మాణ పనులు మొదట్లో వేగంగా పూర్తి చేశారు. అయితే చేసిన పనికి పూర్తిగా బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులను అర్ధాంతరంగా నిలిపివేసినట్లు సమాచారం. సుమారు రూ. 30లక్షల పనులు జరుగగా రూ. 15లక్షల బిల్లులు మాత్రమే విడుదలయ్యాయని మరో రూ.15 లక్షల చెక్కు జారీ చేసినప్పటికీ బిల్లు చెల్లింపు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయానని పలువురు వాపోతున్నారు. ఈ సీజన్ వరకు కవర్‌షెడ్లు అందుబాటులోకి వస్తాయని రైతులు భావించారు. కానీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వర్షాలు వస్తే ఈ సీజన్‌లోనూ తిప్పలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



ప్రతి సీజన్‌లో వర్షాలు కురిసి, తూకం వేయడానికి సిద్ధం చేసిన ధాన్యం తడిసి పోతుంది. కవర్‌షెడ్లు అయితే బాధలు పోతాయని భావించాం. కానీ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ సీజన్ కూడా ఇబ్బందులు తప్పేటట్లు లేదు. అధికారులు చొరవ తీసుకుని కవర్‌షెడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– చింతాల వెంకన్న, రైతు రామన్నపేట

పది రోజుల్లో పనులు ప్రారంభిస్తాం

కవర్‌షెడ్ల నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయిన విషయం వాస్తవమే. గతంలో రూ.15 లక్షల బిల్లును చెల్లించాం. మరో రూ.15లక్షలకు సంబంధించిన చెక్కును జారీ చేశాం. నిర్మాణపనులు మరో పదిరోజుల్లో పునః ప్రారంభమవుతాయి. నెలరోజుల్లో పూర్తి చేసే అవకాశం ఉంది. సీసీరోడ్డు పనులను యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయిన తరువాత మొదలు పెడతాం.

– వహిద్, మార్కెట్ సెక్రటరీ

ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జూలూరు గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలే బీఆర్‌ఎస్ పార్టీకి పునాది అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ హాట్రిక్ విజయం సాధించేలా కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వాలు, బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకుని ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జ్ యాదవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టాలన్నారు. అనంతరం జూలూరులోని అంబేద్కర్ యువజన సంఘానికి చెందిన 25 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మాజీ ఎంపీపీ సార సరస్వతి బాలయ్య రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ అమరేందర్, పీఏసీఎస్ చైర్మన్లు కందాడి భూపాల్‌రెడ్డి, అందెల లింగంయాదవ్, శేఖర్‌రెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి, కందాడి సుధాకర్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశ్, మల్లేశ్‌గౌడ్, సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సుధాకర్‌రెడ్డి, ముత్యాల మహిపాల్‌రెడ్డి, చంద్రంయాదవ్, మహేశ్, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. . శనివారం మండలంలోని నీర్నెముల గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాల గురించి వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఇళ్లు పేదలందరికీ రూ. 5లక్షల వ్యయంతో ఇళ్లు కట్టిస్తుందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. కార్యక్రమంలో ఎండీ జమీరుద్దిన్, సాల్వేరు అశోక్, ఎజాజ్, గుండా జలంధర్‌రెడ్డి, గురుకు శివ, జానీ, ఆవుల నర్సింహ, ఆవుల వేణు, తిరుమలయ్య, పెరుమాండ్ల నవీన్, నోముల ధనమ్మ, కిషన్, నోముల స్వామి, తిలక్, నారాయణ, లింగయ్య, శేఖర్, శ్రీశైలం, రాణి, శోభ, పద్మ, సరస్వతి, రమ్య, రవళి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మర్రిబావితండాలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొర్ర తండా, గంగములతండా, కడపగండితండా, డాకు తండా, రాధనగర్‌తండా, బోటిమిదితండా, వాచ్య తండా, పల్లగట్టుతండా, మర్రిబావి తండాల్లో రూ.4 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన సీఎం కేసీఆర్‌ది అన్నారు. నాలుగేళ్లుగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడి పోయిందాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గుత్త ప్రేంచందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల ఆధ్యక్షుడు దోనూరి జైపాల్‌రెడ్డి, వెంకటేశం, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రామన్నపేట : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : మండలకేంద్రంలోని మదర్ థెరిస్సా హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ జెఎస్ మార్టిన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ స్తోత్రమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ఫర్వీన్ సుల్తానా ఉపాధ్యాయులు కె.అనిత, కిషన్, మహ్మదీబేగం, ఎల్.ప్రదీప్, లింగస్వామి, లక్ష్మి, సైదాబేగం, అనీస్‌ఫాతిమా, నిఖత్ ఫర్వీన్, యాస్మిన్ సుల్తానా, అఫ్రీన్‌సుల్తానా, రజిత తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : ప్రాథమిక పాఠశాలలో..

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా , అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కురాకుల రవీందర్, వెంకటేశ్వర్లు, బోనాల రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చర్యలు తీసుకోవాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని గాంధీపార్కు ఆవరణలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం సీఐ మల్లిఖార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్నె శివారెడ్డి, శ్రీశైలం మధు, శ్రీకాంత్, లింగస్వామి, మధు, రాజు, అశోక్, సాయికుమార్, రఘు, జీవన్‌రెడ్డి, ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ ప ట్టణ, మండల అధ్యక్షుడు పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

సీతారాముల ఉత్సవమూర్తుల ఊరేగింపు

తుర్కపల్లి: మండల కేంద్రంలో సీతారాముల వారి ఉత్సవమూర్తు ఊరేగింపును శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాముల వారి గుట్ట పైన నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామంలోని ఆయానికి చేర్చారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని ఎంపీటీసీ సామ రాం రెడ్డి అన్నారు. శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బోడ లక్ష్మీ బాలయ్య, ఆకుల వెంకన్న, సుదర్శన్, అంజయ్య,కొత్తరాం చెందర్, రామ నర్సింహ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం

మోత్కూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా లో శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లోనిర్వహించినున్న అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు మోత్కూరుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, ప్రజా కవి, ఎం.డి.గుంషావలిని రావాలని ఆహ్వానించినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వంకమామిడిలో ఉచిత వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో హెల్ప్‌ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, మైండ్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె శంకరయ్య, ఉప సర్పంచ్ జింక జంగయ్య, హెల్ప్‌ఏజ్ ఇండియా ప్రతినిధి మనిమిద్దే వేణు, డాక్టర్లు మన్నె సందీప్, బండారు నాగరాజు, సిల్వేరు రాజు, వర్కాల వెంకటేశం, మైండ్ ట్రీ ప్రతినిధులు అభిషేక్, పవన్, పూర్ణిమా, పావని, దీప్తి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయడంపై హర్షం

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో గల శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేయడంపై ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను కలిసి ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనితా ఈశ్వర్ గౌడ్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పాముల పర్తి రాంబ్రహ్మం, శ్రీనివాస చారి, పులిమామిడి భాస్కర చారి, విఠల్,శ్రీనివాస్ గౌడ్, పాముల పర్తి నరేష్ చారి, మైసమ్మ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని వినతి

భువనగిరిటౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ కురుమ సంఘం ఆధ్వర్యంలో శనివా రం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అచ్చయ్య, రవీందర్, సత్యనారాయణ, శ్రీశైలం, మహేందర్ ఉన్నారు.

'బహుజన బాట' విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం: బహుజన బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందోజు శంకరాచారి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఏర్పుల అర్జున్, గండు నాగేంద్రబాబు, కత్తుల నరసింహ, ఎర్రోల వెంకటయ్య, మహేష్, రవి, కుమార్, లింగస్వామి, ప్రదీప్ తదితరులున్నారు.

కేసీఆర్ ముందుచూపుతోనే తెలంగాణ అభివృద్ధి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



గుండాల : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

గుండాల : కేసీఆర్ ముందుచూపుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతా అన్నారు. శనివారం మండలంలోని సుద్దాల గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రజలను దోచుకొని అదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని అన్నారు. పార్టీ కార్యకర్తలే బీఆర్‌ఎస్‌కు బలమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు గూడ ఉపేంద్ర, దార సైదులు, సంగి బాలకృష్ణ, బండారు సంధ్య, మొసలి విజితారెడ్డి, జె.భిక్షమయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్, ఎంపీటీసీలు శ్రీశైలం, క్లస్టర్ ఇన్‌చార్జ్ మొగుళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, రాచకత్తుల పద్మనాభం, మద్దుల బాల్‌రెడ్డి, పాండరి, మహోదయ్ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

యాదగిరిగుట్ట రూరల్: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కొందరు సర్పంచ్‌లు అభివృద్ధి పనులు చేసుకోవడంలో విఫలం అవుతున్నారన్నారు. ఎమ్మెల్యేకు పేరు వస్తుందని అభివృద్ధి పనులు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య, డాక్టర్ మూల్యాంక, ఉపసర్పంచ్ మాదవులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవాలి

రామన్నపేట : గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవా సర్పంచ్ కోళ్ల స్వామి అన్నారు. శనివారం ఉత్తటూరు గ్రామంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించి మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వలమల్ల భాస్కర్, ఉపాధ్యాయులు పావని, సరిత, పంచాయతీ కార్యదర్శి విఠల్ ఎఎన్‌ఎం కేతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు మంజుల సైదమ్మ కవిత ఆశాకార్యకర్తలు అనిత, సంఘబంధం అధ్యక్షురాలు సరోజన పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

భూదాన్‌పోచంపల్లి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కౌన్సిలర్ మోటె రజిత రాజు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వెల్ బేబీ షో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువు, ఎత్తు కొలిచి సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ ఎం. జంగమ్మ, ఆరోగ్య కార్యకర్త లత, ఆశాలు కళమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

బీబీనగర్: మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లలిత, మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు షాహేదాబేగం, మనోహర, శోభ, కమల, నాగమణి, రేణుక, రాధిక పాల్గొన్నారు.

ఊరూరా బలగం సినిమా ప్రదర్శన



రామన్నపేట : నీర్నెములలో బలగం సినిమా వీక్షిస్తున్న గ్రామస్తులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని లప్పానాయక్ తండాలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 'బలగం' సినిమాను ప్రదర్శించారు. గ్రామంలోని పిల్లలు, మహిళలు, పెద్దలు, యువకులు, వృద్ధులంతా ఒకే చోట, కూర్చుని సినిమాను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంక్యానాయక్ పాల్గొన్నారు.

రామన్నపేట మండలంలో..

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం, నీర్నెముల, జనంపల్లి, పల్లివాడ, ఉత్తటూరు గ్రామాల్లో శనివారం యువజన సంఘాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో బలగం సినిమాను ప్రదర్శించారు. బలగం సినిమాను గ్రామాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై ప్రదర్శిస్తుంటే గ్రామస్తులంతా ఒక దగ్గర కూర్చొని సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా గత రోజులను గుర్తు చేస్తున్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామ స్టేజీ వద్ద మాజీ సర్పంచ్ రిక్కల సుధాకర్‌రెడ్డి తన తండ్రి రాంరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గూడూరు శ్రీనివాస్‌రెడ్డి జ్ఞాపకార్థం గూడూరు మంజునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం బీజేపీ నాయకుడు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ కొన్‌రెడ్డి నరసింహ, వంగరి రఘు, నేర్లకంటి నాగరాజు, సూరపల్లి జవహర్, వెంకటేష్, శివాజీ, భాస్కర్, యాదయ్య, షరీఫ్, నాగరాజు, గిరిబాబు, శ్రవణ్‌కుమార్, సాయి, రియాజ్ తదితరులున్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలబోయిన రవి శంకర్, పండుగ రాజు, శ్రీహరి, గణేష్, వేణు, విశ్వనాథ్, భాస్కర్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

'బార్' ఎన్నికల్లో వింత ఘటన

- తన ఓటు సైతం ప్రత్యర్థికే వేసిన న్యాయవాది

చౌటుప్పల్ : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీకి జరిగిన ఎన్నికల్లో వింత ఘటన చోటు చేసుకుంది. అధ్యక్ష పదవి కోసం ఎస్‌ఆర్. భిక్షపతి, వి. నర్సింహారెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ పోటీ చేశా రు. అసోసియేషన్‌లో 32 ఓట్లకు గాను మొత్తం ఓట్లు పోలయ్యాయి. కాగా నర్సింహారెడ్డికి 17, ఊడుగు శ్రీని వా స్‌కు 15 ఓట్లు వచ్చాయి. భిక్షపతికి మాత్రం ఒక్క ఓటు కూడా రాలేదు. తన ఓటు తనకు వేసుకోలేదు. మ రో అభ్యర్థికి వేయడం చర్చనీయాంశంగా మారింది.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో పునర్నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి బీబీనగర్ ఎంపీటీసీ గోళి నరేందర్‌రెడ్డి దంపతులు శనివారం లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచమల్లు లక్ష్మీపద్మావతి, మాజీ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, అచ్చయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు. స్వామి వారిని శనివారం డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

రామన్నపేట : విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సర్పంచ్ యాదాసు కవిత, ఎంపీటీసీ గాదె పారిజాత అన్నారు. శనివారం మండలంలోని మునిపంపుల ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కంచి రవికుమార్, ఉపాధ్యాయులు క్రిష్ణయ్య, వనజాత, ఉమ వార్డుసభ్యుడు డోగిపర్తి భాస్కర్ పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సైదులు



సంస్థాన్ నారాయణపురం: దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మండలంలోని జనగాం గ్రామానికి చెందిన సైదులు ఎన్నికయ్యారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలలో ఆయనకు నియామక పత్రం అందజేశారు.

కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కార్యదర్శిగా రాజు నాయక్

బొమ్మలరామారం : కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని యావపూర్ గ్రామానికి చెందిన మాడవత్ రాజు నాయక్‌ను నియమిస్తూ శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, నాయకులు మోహన్‌బాబు, మోటే గట్టయ్య, మిట్టు నాయక్, గిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ



ప్యాడ్లు పంపిణీ చేస్తున్న మహేష్

భువనగిరి : మండలంలోని కునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేశ్ శనివారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీసాయి ప్రశాంతిని విద్యానికేత్ విద్యార్థులకు స్వామి వివేకానంద యువసేన ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యాదయ్య, యువసేనా జిల్లా అధ్యక్షులు భానుప్రసాద్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి మధు పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నులు అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మాతృదేవోభవ-పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్, ప్రతినిధులు పరమేష్, నరేందర్, బాబురావు, మహేష్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్.యాదమ్మ, ఉపాధ్యాయులు మౌనిక, పద్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.